షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1st Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 243 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 01 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 243 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 01 August 2025 PAGES : 8 PRICE : 3/-


## జగన్ పరిపాలన చేయలేదు.. అవినీతి ముఠాను నడిపారు
### మాణికం ఠాగూర్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 31)

ఏపీ మాజీ సీఎం, వైకాపా అధినేత జగన్ ఓ అవినీతి శాస్త్రవేత్త అని ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణికం ఠాగూర్ వ్యాఖ్యానించారు.



మద్యం ముడుపుల కేసులో రూ.11 కోట్లు దొరకటంపై ఆయన స్పందించారు. “తొలి విడతలో రూ.11 కోట్ల మద్యం ముడుపులు పట్టుబడ్డాయి. జగన్ చేసిన దోపిడీ నగదు ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉంది. మొత్తం రూ. 3,500 కోట్ల స్కామ్ జరిగింది. మద్యం ముడుపులతోనే సినిమాలు, ఆస్పత్రులు నిర్మించారు. ఆ డబ్బుతోనే షెల్ కంపెనీలు ఏర్పాటు చేశారు. ఈ కుంభకోణంలో మనీలాండరింగ్ జరిగింది. జగన్ పరిపాలన చేయలేదు.. అవినీతి ముఠాను నడిపారు. ”అని విమర్శలు గుప్పించారు.

# ఆ పెట్టెల లెక్క జగన్ కే బాగా తెలుసు!...

- లిక్కర్ స్కాంపై నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- సచివాలయంలో నారా లోకేశ్ ప్రెస్ మీట్
- హైదరాబాదులో నగదు పట్టుబడడంపై స్పందన
- ఎంత మొత్తం చేతులు మారిందో తెలుసుకోవాలంటే జగన్‌ను అడగాలని వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 31)

లిక్కర్ కుంభకోణంపై వస్తున్న ఆరోపణలకు సంబంధించి, ఏ పెట్టెలో ఎంత డబ్బు చేరుతుందో జగన్‌కే బాగా తెలుసని మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ శివార్లలోని ఓ ఫాంహౌస్ లో పెద్దఎత్తున డబ్బు పట్టుబడటంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ, ఈ కుంభకోణంలో ఎంత మొత్తం చేతులు మారిందో తెలుసుకోవాలంటే జగన్‌ను అడగాలని లోకేశ్ ఎద్దేవా చేశారు. లోకేశ్ మాట్లాడుతూ, “దేశంలో ఎక్కడైనా లిక్కర్ కంపెనీ రూ. 400 కోట్ల బంగారం కొంటుందా? లిక్కర్ బంగారంతో తయారు చేస్తారా?” అని ప్రశ్నించారు. అవినీతి సొమ్ముతో అద్భుతమైన -మిగతా 2లో

## విచారణ నివేదికను సమర్పించిన కాళేశ్వరం కమిషన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 31)

కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించి విచారణ నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న



కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. -మిగతా 2లో

## భారత్-రష్యాతో ఏ ఒప్పందం చేసుకున్నా సంబంధం లేదు

**ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ట్రంప్ స్పందన**
**భారత్, రష్యా వారి ఆర్థిక వ్యవస్థను మరింత పతనం**

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూలై 31)

భారత్‌తో రష్యా ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు అభ్యంతరం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. -మిగతా 2లో



## ట్రంప్ ఒత్తిడికి భారత్ లొంగకూడదు



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూలై 31)

భారత దిగుమతులపై 25శాతం సుంకంతో పాటు అదనంగా జరిమానాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రకటన సరికాదన్నారు. గురువారం పార్లమెంటు వెలుపల విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ‘భారత వాణిజ్యానికి అమెరికా అతి పెద్ద మార్కెట్. మన ఎగుమతులే 87-90 బిలియన్ డాలర్ల వరకు ఉంటాయి. రష్యా నుంచి దిగుమతులు చేస్తున్నందుకు సుంకాలు, జరిమానా విధిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసం ఇది హెచ్చరిక కావొచ్చు. టారీఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులు తగ్గితే అది మనకు నష్టం కలుగుతుంది. ఇది మన జీడీపీపై కూడా ప్రభావం చూపించొచ్చు. -మిగతా 2లో

## ట్రంప్ సుంకాల మోత.. పార్లమెంటులో పీయూష్ గోయల్ ప్రకటన



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూలై 31)

భారత్ నుంచి వచ్చే అన్ని రకాల వస్తువులపై 25 శాతం పన్నులతోపాటు అదనంగా పెనాల్టీలు విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%ఈళిదీబిజిఖి ఊజీతిళీచీ%) ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ (%ఆరిగితిరీనీ స్త్రళిగిబిజి%) పార్లమెంటు ఉభయ సభల్లో ప్రకటన చేశారు. సుంకాల ప్రభావాలపై అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడించారు. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పదేళ్లలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా భారత్ పయనిస్తోందన్న అంశాన్ని గుర్తుచేశారు.“ఏప్రిల్ 2న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార సుంకాలపై కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేశారు. భారత్ ఉత్పత్తులపై 26 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 9 నుంచి అమల్లోకి వచ్చేలా షెడ్యూల్ చేశారు. అనంతరం దాన్ని 90 రోజులపాటు తాత్కాలికంగా వాయిదా వేశారు. అప్పటివరకు 10 శాతం సుంకాలు విధించారు. ఆపై ఆగస్టు 1 వరకు పొడిగించారు. ఇరుదేశాల మధ్య పరస్పర -మిగతా 2లో

## ఆయన చైనా గురు

**అందుకే బీజింగ్ ఒలింపిక్స్‌కు వెళ్లారు**
**రాహుల్‌గాంధీపై జైశంకర్ పరోక్ష విమర్శలు**
**ముగ్గురు ఉగ్రవాదుల తలలు లేపేశాం: అమిత్‌షా**
**రాజ్యసభలో కొనసాగిన చర్చ.. చివర్లో విపక్షం వాకౌట్**

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూలై 31)

దిల్లీ: లోక్‌సభ విపక్షనేత రాహుల్‌గాంధీ ‘చైనా గురు’ అని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ వ్యంగ్యంగా సంబోధించారు. రాహుల్ పేరు ప్రస్తావించకుండానే తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌పై బుధవారం రాజ్యసభలో కొనసాగిన ప్రత్యేక చర్చలో ఆయన మాట్లాడారు. “నేను చైనా గురు కాను. అందుకే ఇటీవలి నా పర్యటనలో అక్కడ ఎవరితోనూ రహస్యంగా సమావేశం కాలేదు.. గోప్యంగా ఒప్పందాలూ కుదుర్చుకోలేదు. ఉగ్రవాదం, ఉద్రిక్తతలు, వాణిజ్యం, ఉభయదేశాలకు -మిగతా 2లో



## చేసిన తప్పులకు పశ్చాత్తాపం లేని జగన్‌ను ప్రజలు ఎప్పటికీ క్షమించరు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 31)

జగన్ ఐదేళ్ల పాలనలో సీఎంఆర్‌ఎఫ్ నిధులను పక్కదోవ పట్టించారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పేదలకు వైద్య సాయం అందించకుండా మానవత్వం మరిచారని మండిపడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో గురువారం మంత్రి నిమ్మల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 82 మందికి రూ.61 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇంకా మిగిలిపోయిన వనరులను దోచుకోవడానికే -మిగతా 2లో



## నెల్లూరులో జగన్ పర్యటన.. ఆంక్షలు ఉల్లంఘించి జన సమీకరణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 31)

వైకాపా అధినేత జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు పోలీసుల ఆంక్షలు ఉల్లంఘించారు. హెలికాప్టర్‌లో నెల్లూరుకు చేరుకున్న జగన్ నేరుగా సెంట్రల్ జైలు వద్దకు వెళ్లి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో ములాఖత్ అయ్యారు. జైల్లోకి ముగ్గురుకి మాత్రమే పోలీసులు అనుమతి ఇచ్చారు. కాకాణితో ములాఖత్ ముగిసిన తరువాత నెల్లూరు నగరంలోని మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి బయల్దేరారు. నెల్లూరు ఆర్‌అండ్‌బీ -మిగతా 2లో



## మాజీ ఎంపీ ఆదాలను కలిసిన కందుకూరు వైసీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 31) నెల్లూరులో మాజీ సీఎం వైయస్ జగనన్న పర్యటనలో నెల్లూరు మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు వెలిచర్ల ధనకోటి, చేవూరు శ్రీనివాసమూర్తి, సన్నీ బోయిన మాధవరావు వెలిచెర్ల చంద్రశేఖర్, మట్టపు ప్రభాకర్‌లు కలిసారు.

## ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 31) మండలంలోని ఓగూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఒంగోలు డెయిరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, గోచిపాతల మోషే, బద్దిపూడి శిఖామణి, జెల్లీ ప్రతాప్, వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, రావినూతల రమేష్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఎస్ఐ మరిడి నాయుడు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 31) వలేటివారిపాలెం టోల్ గేట్ వద్ద ఎస్ఐ మరిడి నాయుడు ఆధ్వర్యంలో వాహనాలను పోలీసులు విస్తృతంగా తనిఖీ చేశారు. రహదారి నుండి రాకపోకలు సాగిస్తున్న ప్రతి వాహనాన్ని నిలిపి, వాటికి సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీల్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ దంపతులకు సత్కారం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 31) కనిగిరి మండలం ఏరువారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ.. ఉద్యోగ విరమణ చేసిన మహబూబ్ ముంతాజ్, చైర్మన్ అబ్దుల్ గఫార్ దంపతులను గుడ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రమేష్ నవ కుమార్ ,మదర్ సేవా సమితి అధ్యక్షులు ఎస్ ఎన్ రసూల్ సన్మానించారు. వారితో పాటు మదర్ సేవా సమితి సభ్యులు నాదెళ్ల నరసింహారావు మాజీ ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శీను, పాతకోట రవికుమార్ తదితరులు సన్మానించారు.

### మొదటి పేజీ తరువాయి

# ఆ పెట్టెల లెక్క జగన్ కే బాగా తెలుసు!...

పెట్టుబడులు పెట్టవచ్చని వీరు నిరూపించారని, ఇది రాజకీయాల్లో నేరమయతత్వానికి గొప్ప ఉదాహరణ అని విమర్శించారు. అదాన్ డిస్టిలరీ నుంచి పిఎల్ఆర్ కంపెనీకి డబ్బు బదిలీ అయిందని, అక్కడి నుంచి జగన్‌కు చేరిందని లోకేశ్ స్పష్టం చేశారు. పీఎల్ఆర్ సంస్థ అవినీతి కంపెనీ అని, లిక్కర్ కంపెనీ నుంచి పీఎల్ఆర్ కు ఎందుకు డబ్బు వెళ్లిందో సూటిగా ప్రశ్నిస్తున్నానని లోకేశ్ డిమాండ్ చేశారు. తమ అకౌంట్ కు డబ్బు వచ్చిన మాట నిజం కాదని పెద్దిరెడ్డి చెప్పగలరా అని ఆయన సవాల్ విసిరారు. గత ప్రభుత్వ హయాంలో అమాయకుల ప్రాణాలను బలిగొన్న కల్తీ మద్యంపై కూటమి పోరాడిందని, ఇప్పుడు పారదర్శకమైన పాలసీని తీసుకొచ్చామని లోకేశ్ తెలిపారు.

"జగన్ బయట తిరుగుతున్నారంటే ఎమర్జెన్సీ లేదనే అర్థం!"

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు ఉన్నాయన్న జగన్ వ్యాఖ్యలను లోకేశ్ తీవ్రంగా ఖండించారు. "అటువంటి పరిస్థితులే ఉంటే జగన్ బయట తిరిగే వారా? స్వేచ్ఛగా హెలికాప్టర్‌లో తిరుగుతున్నారు, ఆయనకు పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తున్నాం" అని లోకేశ్ పేర్కొన్నారు. నెల్లూరులో జగన్ పర్యటించే ప్రాంతంలో జరుగుతున్న నిర్మాణ పనుల వల్ల మట్టి తొలగించబడిందని, దాన్ని తమపై రుద్దవద్దని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం పర్యటన సందర్భంగా వైసీపీ కార్యకర్తలు హెలికాప్టర్ అద్దాన్ని పగలగొట్టడం వల్ల రూ. 16 లక్షల నష్టం వచ్చిందని అద్దెకు ఇచ్చిన సంస్థ వాపోయిందని లోకేశ్ గుర్తు చేశారు.మాజీ ముఖ్యమంత్రి బయటకు వెళితే 3,000 మంది పోలీసులను వినియోగిస్తున్నామని, ముఖ్యమంత్రికి కూడా అంత భద్రత ఉండదని లోకేశ్ వివరించారు. ఈరోజు నెల్లూరు పర్యటనలో కూడా వైసీపీ కార్యకర్తలు పోలీసులను కొట్టారని, పోలీసులు లేకుండా చేస్తే జగన్ ఎక్కడికైనా వెళ్లగలరా అని ఆయన ప్రశ్నించారు. తమ ప్రభుత్వం జగన్ మాదిరిగా సొంత కార్యకర్తలను చంపలేదని లోకేశ్ అన్నారు. తల్లిపైన కేసు గెలిచాక సంబరాలు చేసుకున్న ఏకైక కొడుకు జగన్ మాత్రమే అని, తల్లి, చెల్లిపైనా ఎవరైనా కేసు పెడతారా అని లోకేశ్ మండిపడ్డారు. 2021లో వారికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను లాగేసుకున్న నాయకుడు జగన్ అని, తల్లికి, చెల్లికి న్యాయం చేయలేనివాడు రాష్ట్రంలోని మహిళలకు ఏం న్యాయం చేస్తారని లోకేశ్ దుయ్యబట్టారు.రాజ్యాంగం అందరికీ తిరిగే స్వేచ్ఛను ఇచ్చిందని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని తాము అమలుచేస్తున్నామని లోకేశ్ పునరుద్ఘాటించారు. జగన్ పర్యటనకు వెళ్లినపుడు పోలీసులు జనాలను క్రమబద్ధీకరిస్తున్నారని, ఆయనపై జనం పడితే మళ్లీ తమకు భద్రత ఇవ్వలేదని చెబుతారని అన్నారు. మందు, డబ్బు ఇచ్చి జనాలను వారి కార్యక్రమాలకు తోలుతున్నారని ఆయన ఆరోపించారు. గతంలో సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జగన్ కారు కిందపడి ఒక వ్యక్తి చనిపోయారని, ఒకరు గుండెపోటుతో మరణించారని, అంబులెన్స్‌లో చిక్కుకొని మరొకరు చనిపోయారని లోకేశ్ గుర్తు చేశారు. అటువంటివి జరగకుండా క్రమబద్ధీకరిస్తే తప్పు ప్రభుత్వానిది అంటారని ఆయన విమర్శించారు. జగన్ లా తాము గేట్లకు తాళ్లు కట్టడం లేదని, చంద్రబాబు ఇంటి చుట్టూ 144వ సెక్షన్ అమలు చేసినట్టుగా తాము చేయడం లేదని లోకేశ్ స్పష్టం చేశారు.

## విచారణ నివేదికను సమర్పించిన కాళేశ్వరం కమిషన్

2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు వెంటనే కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

## భారత్-రష్యాతో ఏ ఒప్పందం చేసుకున్నా సంబంధం లేదు

ఆ దేశాలు వారి ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చుకుంటున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ఆయన మరోసారి స్పందించారు.

భారత్ అత్యధిక సుంకాలు విధిస్తోందని, అందుకే న్యూఢిల్లీతో తాము చాలా తక్కువగా వ్యాపారం చేస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. రష్యా, అమెరికా కలిసి ఎలాంటి వ్యాపారాలు చేయడం లేదని ఆయన తేల్చి చెప్పారు.

భారత్ దిగుమతులపై ట్రంప్ 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురును కొనుగోలు చేయడమే ఇందుకు కారణమని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్‌పై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతోందని దిమిత్రి అంటున్నారని, బహుశా తనే ఇంకా అధ్యక్షుడిగా ఉన్నానని భావిస్తున్నాడేమోనని ట్రంప్ వ్యాఖ్యానించారు.

## ట్రంప్ ఒత్తిడికి భారత్ లొంగకూడదు

అమెరికా డిమాండ్లు పూర్తిగా అర్థం లేనివిగా ఉన్నాయి. వాటిని ప్రతిఘటించే హక్కు భారత్‌కు ఉంది. వారిని సంతోషపెట్టడానికి మన జీవనోపాధిని పణంగా పెట్టలేం. మన అవసరాలను కూడా అగ్రరాజ్యం అర్థం చేసుకోవాలి' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ టారిఫ్‌ల విషయంలో మన దేశ విధానంపై నమ్మకం ఉందని థరూర్ పేర్కొన్నారు. తర్వాత ఎం జరుగుతుందనేది కొనసాగుతున్న చర్చలపై ఆధారపడి ఉంటుందన్నారు. అమెరికా ఒత్తిడికి లొంగిపోకుండా.. న్యూదిల్లీ జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తుందనే కారణం చూపుతూ.. భారత దిగుమతులపై ట్రంప్ 25శాతం సుంకాలతో పాటు పెనాల్టీలు విధించారు. ఆగస్టు 1 నుంచి ఇది అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూదిల్లీ ఒకటని ఈ సందర్భంగా మళ్లీ ఆరోపించారు. ఈ క్రమంలోనే రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు సంబంధం లేదని ఆయన మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు.

## చేసిన తప్పులకు పశ్చాత్తాపం లేని జగన్‌ను ప్రజలు ఎప్పటికీ క్షమించరు

జగన్ ఆరాట పడుతున్నారని దుయ్యబట్టారు. చేసిన తప్పులకు పశ్చాత్తాపం లేని ఆయన్ను ప్రజలు ఎప్పటికీ క్షమించరని మండిపడ్డారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా, చంద్రబాబు మానవత్వంతో సీఎం సహాయనిధిని పునరుద్ధరించారని గుర్తుచేశారు. జగన్ హయాంలో ఆస్పత్రుల యాజమాన్యాలకు చెల్లించాల్సిన నిధులను సైతం కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర విధ్వంసంతో పాటు ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని విమర్శించారు.

## నెల్లూరులో జగన్ పర్యటన.. ఆంక్షలు ఉల్లంఘించి జన సమీకరణ

అతిథి గృహం వద్ద మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి బైఠాయించారు. కార్యకర్తలను పోలీసులు అనుమతించట్లేదని ఆందోళనకు దిగారు. జగన్ పర్యటనకు పోలీసు ఆంక్షలు ఉన్నా.. నిబంధనలకు విరుద్ధంగా జన సమీకరణ చేశారు. వేదాయపాలెం, కరెంట్ ఆఫీస్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో భారీగా గుమికూడారు.అనంతపురం జిల్లా రాప్తాడు, ప్రకాశం జిల్లా పొదిలి, పల్నాడు జిల్లా రెంటపాళ్ల, చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పర్యటనల్లో వైకాపా శ్రేణులు ఆంక్షలను ధిక్కరించిన నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. జగన్ పర్యటనకు ఇన్‌ఛార్జి ఎస్పీ దామోదర్ ఆంక్షలతో కూడిన అనుమతినిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హెలిప్యాడ్ వద్ద 10 మంది, జైలు దగ్గర ములాఖత్‌కు ముగ్గురు, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటి దగ్గర 100 మందికి మించి అనుమతించకూడదని స్పష్టంచేశారు. అయినా... కార్యాకర్తలను భారీగా తరలించేందుకు వైకాపా నేతలు విశ్వప్రయత్నం చేశారు. ఎక్కడికక్కడ పోలీసులు తనిఖీలు నిర్వహించి కార్యకర్తలను నిలువరించారు. నిబంధనల్ని ఉల్లంఘించే వారిపై చర్యలు చేపట్టారు.

## ట్రంప్ సుంకాల మోత.. పార్లమెంటులో పీయూష్ గోయల్ ప్రకటన

ప్రయోజనకరమైన 'ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం' కోసం మార్చిలో చర్చలు ప్రారంభమయ్యాయి. అక్టోబర్- నవంబర్ నాటికి ఒప్పందం మొదటి దశను పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం" అని పీయూష్ గోయల్ తెలిపారు.రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారీగా సుంకాలు విధిస్తామని భారత్ సహా పలు దేశాలను ఇటీవల పలుమార్లు అమెరికా హెచ్చరిస్తూ వచ్చింది. ఈ క్రమంలో ఇదే కారణాన్ని చూపుతూ.. భారత్ ఉత్పత్తులపై 25శాతం సుంకంతోపాటు, పెనాల్టీలు కూడా విధించింది. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటని ట్రంప్ ఆరోపించారు. రష్యా నుంచి దిగుమతుల కారణంగా యూఎస్ పెనాల్టీలకు గురైన తొలి దేశం భారత్. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తనకు సంబంధం లేదని.. వారి ఆర్థిక వ్యవస్థలను మరింత పతనం చేసుకుంటున్నాయని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# ఆయన చైనా గురు

ఆసక్తి ఉండే ఇతర అంశాలపైనే చర్చించాను. మనదగ్గర ఒక చైనా గురు ఉన్నారు. ఆయనకు ఆ దేశంపై ఎంతో ప్రేమ. ఇరు దేశాలకు సంబంధించి ఆయనొక ఒప్పందం కుదుర్చుకున్నారు. దానిపేరు చిండియా (చైనా+ఇండియా). నా చైనా పర్యటనలో కొన్ని లోటుపాట్లు ఉండవచ్చు. ఎందుకంటే నేను చైనా (బీజింగ్) ఒలింపిక్స్‌కు వెళ్లి ఎవరిచేతా పాఠాలు చెప్పించుకోలేదు. నన్నెవరూ దానికి పిలవలేదు. ఎందుకంటే నేను ప్రత్యేక వ్యక్తిని కాను. ఒకరు మాత్రం ఆ ఒలింపిక్స్‌కు వెళ్లి జ్ఞానం పొందారు. వారు అక్కడ చైనావాళ్లనే కాదు.. వేరేవారినీ కలిశారు. ఒలింపిక్స్ క్లాస్‌రూంలో నిద్రపోవడం వల్ల ఆయన నేర్చుకోవాల్సినవి కొన్ని మిగిలిపోయాయేమో. అందుకే చైనా రాయబారిని ఇంటికి ఆహ్వానించి మరోసారి ట్యూషన్ చెప్పించుకున్నారు. చైనావల్ల మన దేశానికి యూపీఏ పాలనలో ఏయే రూపాల్లో నష్టం వాటిల్లిందో ఆ గురు గుర్తెరగాలి" అని జైశంకర్ హితవు పలికారు. పాక్‌తో పోరు విరమణలో వేరే దేశం జోక్యం గానీ, వాణిజ్య సంబంధం గానీ లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ మాదిరిగా కాకుండా ఇప్పుడు మన దేశంలో ఉగ్రదాడికి ప్రతిదాడి అదేరోజు ఉంటుందని స్పష్టంచేశారు.

## బస్సు డ్రైవర్లకు, క్లీనర్లకు ఇన్సూరెన్స్ చేయించండి

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 31) హైర్ బస్సులో డ్రైవర్లకు, క్లీనర్ల రక్షణకు ఇన్సూరెన్స్ చేయించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సూచించారు. హైర్ బస్ డ్రైవర్స్, క్లీనర్స్ యూనియన్ పదవ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఆర్టీసీ డిపో నందు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. డ్రైవర్లు, క్లీనర్ల కుటుంబాలకు రక్షణ ఉండాలని, అందుకు హెయిర్ బస్సు ఓనర్లు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేయించాలని తెలిపారు. ప్రభుత్వం ఆర్టీసీ లో అనేక మార్పులు తెస్తుందని, నూతన బస్సులను ఏర్పాటు చేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం జరిగిందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నాలుగు సార్లు బస్సు చార్జీలు ఇష్టానుసారంగా పెంచారు తప్ప ఆర్టీసీ కార్మికులను, ప్రయాణికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజలపై భారాన్ని మోపారు కాబట్టే వైసీపీకి ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పారని అన్నారు. తన కంపెనీలో పని చేసే సిబ్బంది ప్రతి ఒక్కరికి తాను ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందని, అలాగే జర్నలిస్టులకు, ఫోటోగ్రాఫర్లకు కూడా తాను ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందన్నారు. అలాగే హైర్ బస్సుల్లో పనిచేసే ప్రతి కార్మికునికి యజమానులు ఇన్సూరెన్స్ చేయించి ఆదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, కూటమి నాయకులు పాల్గొన్నారు.





షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు · తెలుగు దినపత్రిక
ప్రకాశం

# వరదలు వస్తే తక్షణమే నివారణ, సహాయక చర్యలకు సంసిద్ధంగా ఉండాలి



**అధికార యంత్రాంగానికి సూచించిన జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 31)**

వరదలు వస్తే తక్షణమే నివారణ, సహాయక చర్యలకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విపత్తు నిర్వహణ, నిర్మూలన, ముందస్తు ప్రణాళిక అంశాలపై ఆర్డీవోలతో గురువారం ఆయన ముందస్తు సమావేశం నిర్వహించారు. విపత్తుల నిర్వహణపై సూక్ష్మ స్థాయిలో సమగ్ర ప్రణాళిక ఉండాలని కలెక్టర్ చెప్పారు. కృష్ణానది వరద అకస్మాత్తుగా వస్తే మునిగే ప్రాంతాలు, ప్రభావిత ప్రాంతాల వివరాలు, జనాభా వివరాలు సేకరించాలన్నారు. తీర ప్రాంతంలో ఉన్న బాపట్ల జిల్లాకు తుపాను హెచ్చరికలు వస్తే ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో గుర్తించాలన్నారు. దెబ్బతినే గృహాలు, ప్రాంతాలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. అలాగే భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాలు, జలమయం అయ్యే గృహాల వివరాలు ముందస్తుగా గుర్తించాలన్నారు. వరద, తుపాను, భారీ వర్షాలకు నష్టాలు, ముందస్తుగా తీసుకోవలసిన చర్యలపై వేరువేరుగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. కృష్ణానది ఎగువ ప్రాంతాలలో వర్షాలు అధికంగా కురవడం, డ్యాములలోకి వరద నీరు చేరుతుందన్నారు. ఈ నేపథ్యంలో వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నందున్న లంక గ్రామాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. 14 నివాస ప్రాంతాలు మునిగే అవకాశం ఉందన్నారు. కృష్ణానది కరకట్ట బలహీనంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలలో ఇసుక బస్తాలతో బలోపేత చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆ ప్రాంతాలలో గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధులు చిన్నారులను గుర్తించి వివరాలు పంపాలన్నారు. మర బోట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. పునరావాసు కేంద్రాలు ముందుస్తుగా గుర్తించాలన్నారు. మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు, పునరావాస కేంద్రాలలో పది రోజులు భోజన సదుపాయాలు అందించేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సహాయక చర్యలకు

(తరువాయి 4లో...)

# అర్హులైన ప్రతి రైతుకు 'అన్నదాత సుఖీభవ' పథకం

**అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి**

**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)**

అర్హులైన ప్రతి రైతుకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకం అమలుపై గురువారం సచివాలయం నుండి వివిధ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ, ఆగష్టు,2వ తేదీన 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' కింద 3174. 4 కోట్ల రూపాయలను రాష్ట్రంలోని 46 లక్షల 85 వేల 831 మంది రైతులకు అందించడం జరుగుతుందన్నారు. 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకం మొదటి విడతలో రాష్ట్ర ప్రభుత్వం 5 వేల రూపాయలు చొప్పున, కేంద్ర ప్రభుత్వం 2 వేల రూపాయలు చొప్పున మొత్తం 7 వేల రూపాయలను అర్హులైన రైతులకు అందించడం జరుగుతుందన్నారు. అర్హుడైన చివరి రైతు వరకు 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకంను వర్తింపచేయాలన్నారు. 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' కార్యక్రమాన్ని జిల్లా, గ్రామ స్థాయిలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని, ప్రజాప్రతినిధులను, రైతులను భాగస్వాములను చేయాలన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు , విత్తనాలు, ఎరువులు పంపిణీ, 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్', మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాయితీతో సాగులో యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగం, తదితర అంశాలను రైతులకు, ప్రజలకు తెలియజేయాలన్నారు. నీటి పరిరక్షణ, నీటి నిర్వహణ ప్రధానమైనదని, రాష్ట్రంలో ప్రస్తుతం సగటు వర్షపాతం తక్కువగా ఉన్నందున ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేందుకు కలెక్టర్లు సాగునీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, మారుతున్న ప్రపంచపు ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటలు పండించడంతోపాటు రైతులు లాభపడేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు దర్శి తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ, దర్శి మండలం తూర్పువీరాయపాలెం గ్రామంలో జరగనున్న అన్నదాత

(తరువాయి 4లో...)

# ముఖ్యమంత్రి పర్యటనను సమన్వయంతో విజయవంతం చేయాలి

**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జులై 31)**



అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 2న దర్శి మండలం, తూర్పువీరాయపాలెం గ్రామానికి విచ్చేయుచున్న నేపథ్యంలో అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణతో కలిసి దర్శిలోని తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్లు పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ రాష్ట్ర స్థాయి కార్యక్రమం దర్శి మండలం తూర్పువీరాయపాలెం గ్రామంలో జరుగుచున్నందున, సదరు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు విచ్చేయుచున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి గారి పర్యటనకు సంబంధించి కేటాయించిన విధులను తూచాతప్పకుండా పాటిస్తూ అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి గారి పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, సభాస్థలంలో డయాస్, బ్యారికేడింగ్, విఐపి మరియు పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమం జరుగుచున్నందున సంబంధిత శాఖల హెచ్‌ఓడిలు (తరువాయి 4లో...)



# వైభవంగా వరికుంట్ల అనిల్ జన్మదినోత్సవ వేడుకలు




**అభిమానుల సందడి మధ్య భారీ జన్మదినోత్సవ మహోత్సవం**

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందుల**



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 31)**

రాష్ట్రంలో యువ నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తున్న టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) జన్మదినోత్సవ వేడుకలు గురువారం అద్భుతంగా, అత్యంత వైభవంగా, అభిమానం-ఆశీర్వాదాల వర్షం మధ్య ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. అతని పై అభిమానులు చూపించిన ఆదరణ, ప్రజా నాయకులు ప్రకటించిన అభినందనలు ఈ వేడుకను చారిత్రకంగా మార్చాయి. వేదికగా ఏర్పడిన పెద్ద బస్టాండ్ ప్రాంగణం వద్ద మేకుల్లాంటి ఫ్లెక్సీలు, బ్యానర్లు, బెలూన్లు, పూల అలంకరణలతో నిండిపోయింది. వందలాది మంది అభిమానులు, యువత, నాయకులు అక్కడకు చేరుకుని హర్షధ్వానాలు గుప్పిస్తూ వేడుకను మరింత ఉత్సాహవంతంగా మార్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి , వరికుంట్ల అనిల్‌తో కలిసి ప్రత్యేకంగా రూపొందించిన భారీ జన్మదిన కేక్‌ను కట్ చేసి అనిల్‌కు స్వయంగా కేక్ తినిపించి అభిమానులతో ఆనందం పంచుకున్నారు. అనంతరం ఆయన అనిల్‌ను (తరువాయి 4లో...)

# అర్హులైన ప్రతి రైతుకు 'అన్నదాత సుఖీభవ' పథకం



సుఖీభవ రాష్ట్ర స్థాయి కార్యక్రమం ప్రారంభోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడం జరుగుతుందని ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే జిల్లాలో అర్హులైన ప్రతీ రైతుకు 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకం అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ వరలక్ష్మి, మెప్మా పీడీ శ్రీహరి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, డిపిఓ వెంకట నాయుడు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనను సమన్వయంతో విజయవంతం చేయాలి

ఈ కార్యక్రమానికి వస్తున్నందున,వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి రైతులతో ఇంటరాక్ట్ అవుచున్నందున సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు లక్ష్మీ ప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, పశు సంవర్ధక శాఖ జేడి రవి కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. తొలుత రాష్ట్ర సాంఘిక మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలసి తూర్పు వీరాయపాలెంలో పర్యటించి బహిరంగ సభ, హెలిప్యాడ్ కోసం స్థల పరిశీలించి అధికారులకు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.

# పీజీఆర్ఎస్‌లో ప్రతి అర్జీకి పరిష్కారం కావాలి

### అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
### బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 31)**
బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గురువారం కలెక్టరేట్‌లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఉదయం కార్యాలయానికి వచ్చిన ఆయన, అనూహ్యంగా ప్రజా సమస్యల పరిష్కార విభాగం (పీజీఆర్ఎస్) సెల్‌లోకి వెళ్లి అధికారుల పనితీరును తనిఖీ చేశారు. కంప్యూటర్ వద్ద కూర్చొని పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఫిర్యాదుదారులకు స్వయంగా ఫోన్ చేసి, "అమ్మా, నేను మీ కలెక్టర్ మాట్లాడుతున్నా.. మీరు ఇచ్చిన ఫిర్యాదు పరిష్కారం అయ్యిందా?" అంటూ వారి సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలి, అధికారుల పనితీరులో నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలపై వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఆయన, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే పీజీఆర్ఎస్ సమర్థంగా, పారదర్శకంగా పనిచేయాలన్నారు.

## కొమ్ము గోపాలరావుకి పలువురి సన్మానం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)**
ఎస్ సి కార్పొరేషన్ ప్రకాశం జిల్లా నందు 40 సంవత్సరాలుగా తన సుదీర్ఘ పయనంలో డ్రైవర్‌గా బాధ్యతలు చేస్తూ 31.07.2025 ఉద్యోగ విరమణ చేస్తున్న కొమ్ము గోపాలరావుకి ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కొర్రా అర్జునాయక్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.నరసింహారావు, ఏ ఈ ఓ శ్రీనివాస్ కుమార్ , సహచర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సత్కరించారు.

# వైభవంగా వరికుంట్ల అనిల్ జన్మదినోత్సవ వేడుకలు




























ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఎమ్మెల్యే కందుల సందేశం**

వరికుంట్ల అనిల్ యువతలో ఉత్సాహం, సేవా దృక్పథానికి ప్రతిరూపం. యువ నాయకుడిగా ఎదుగుతున్న అనిల్ ప్రజల మధ్య ప్రజ్ఞ, పద్ధతిగల నాయకుడిగా నిలుస్తున్నారు. ఆయనకు నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, ప్రజాభిమానంతో కూడిన విజయవంతమైన జీవితాన్ని ఆశిస్తున్నాను. ఇలానే ప్రజలతో పాటు ఉండి సేవ చేయాలని ఆశిస్తున్నాను అని ఆకాంక్షలు వెలిబుచ్చారు.

అనిల్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై, వివిధ రూపాల్లో తమ అభిమానాన్ని చాటారు. కొందరు చేతిలో పుష్పగుచ్ఛాలతో, మరికొందరు బహుమతులతో, ఇంకొందరు స్వీయంగా తయారు చేసిన ఫొటో ఫ్రేములు, పోస్టర్లతో అభిమానాన్ని ప్రకటించారు.

బైక్ ర్యాలీలు, ఫ్యాన్స్ అసోసియేషన్‌ల వేడుకలు, స్వీయంగా రూపొంది తీసిన పాటలు ఇవన్నీ కలిసి ఈ వేడుకను ఒక సంబరంగా తీర్చిదిద్దాయి.

**సేవా కార్యక్రమాలతో పుట్టినరోజు స్పెషల్**

వరికుంట్ల అనిల్ పుట్టినరోజు సందర్భంగా సాంప్రదాయ హడావిడితో పాటు, సేవా కార్యక్రమాలు సైతం చేపట్టారు. పేదలకు అన్నదాన కార్యక్రమం, పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ, వృద్ధులు, దివ్యాంగులకు బట్టల దానం, నగరపంచాయతీ కార్మికులకు కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఇవన్నీ ఆయన జన్మదిన వేడుకలను మరింత అర్థవంతంగా,



సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాయి.

**వరికుంట్ల అనిల్ స్పందన**

ఈ సందర్భంగా మాట్లాడిన వరికుంట్ల అనిల్ ఈ జన్మదిన వేడుక నాకు జీవితాంతం గుర్తుండిపోయే విశేష సందర్భం. నాకు శుభాకాంక్షలు తెలిపిన నా అభిమానులకు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నకి, టిడిపి నాయకులు, నా మిత్రులకు, ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీరు చూపించిన ప్రేమే నాకు సేవాశక్తి. మీ ఆశీస్సులు ఆశ్రయంగా ప్రజల కోసం పనిచేయడమే నా ధ్యేయం," అన్నారు.

**సామాజిక మాధ్యమాల్లో శుభాకాంక్షల వెల్లువ**

అనిల్ పుట్టినరోజు సందర్భంగా ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలపై అభినందనల సందేశాలు ట్రెండ్ అయ్యాయి. హ్యాష్‌ట్యాగ్‌లు, ఫొటో మోంటేజ్‌లు, వీడియోల ద్వారా అనేక మంది అభిమానులు తనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలు వరికుంట్ల అనిల్ ప్రజల్లో పొందిన ఆదరణకు నిదర్శనంగా నిలిచాయి. రాజకీయాల్లో యువత తలపెట్టిన మార్పులకు మార్గదర్శిగా ఈ తరహా నాయకులు నిలుస్తారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

సేవా మనోభావంతో పండిన ఈ వేడుక నిజమైన ప్రజానాయకుడి జన్మదినోత్సవానికి నిదర్శనమైంది. ఈ వేడుకల్లో పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, శివాలయం ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, ఏఎంసి డైరక్టర్లు రోళ్ళ శ్రీను, సోమిశెట్టి శ్రీదేవి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ హమ్మద్, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, తానికొండ వెంకట్రావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, యాసీన్, సోమయ్య, సామి రాజ, ముని శ్రీనివాసులు, వరికుంట్ల నిరంజన్, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 31)**
నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

# వరదలు వస్తే తక్షణమే నివారణ, సహాయక చర్యలకు సంసిద్ధంగా ఉండాలి



యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి 30 కుటుంబాలకు ఒక ఉద్యోగి అందుబాటులో ఉండేలా నియామకాలు చేసుకోవాలన్నారు. నివాస ప్రాంతానికి ఒక మండల అధికారిని నియమించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, సిపిఓ షాలెంరాజు, సంబంధిత విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండ శాశ్వత త్రాగునీటి పథకం పూర్తి చేస్తాం

## రూ.18 కోట్లతో మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు
## బొల్లా డ్రామాలు ప్రజలు నమ్మరు
## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు









**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 31)**

రూ.210 కోట్లతో వినుకొండ పట్టణానికి త్రాగునీటి పథకాన్ని పూర్తిచేసి శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు తెలిపారు. పట్టణంలోని 20వ వార్డు కుమ్మరి బజారులో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమానికి చీఫ్ విప్ జీవి ముఖ్యఅతిథిగా హాజరై స్వయంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనను చూసి వైసిపి నేతలకు మైండ్ బ్లాక్ ఐ ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రౌడీయిజం, గూండాయిజం, నాసిరకం మద్యం, గుట్కాలు, నాసిరకం మద్యం, డ్రగ్స్ ఆంధ్ర గా మార్చి అరాచకాలు సృష్టించి ఏపీ బ్రాండ్ ను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలలకు సర్వ నాశనమైన వ్యవస్థలను సీఎం చంద్రబాబు నాయుడు చెక్క దిద్దారని తెలిపారు. సింగపూర్ పర్యటన విజయవంతం చేసుకుని ఏపీలో పెట్టుబడులు పెట్టండి పెట్టేందుకు పారిశ్రామికవేత్తల ఆమోదాన్ని పొందడం జరిగిందన్నారు. రాష్ట్రానికి త్వరలో 9.34 లక్షల కోట్లు పెట్టుబడులకు ఒప్పందం కుదిరిందని, ఏడాదిలో రాష్ట్రంలోని నిరుద్యోగులు 10 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ బాబు బాటలు వేస్తున్నారని అన్నారు. వినుకొండ పట్టణానికి 210 కోట్లతో శాశ్వత త్రాగు నీటి పథకం తీసుకొచ్చామని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. 18 కోట్లు నిధులతో పట్టణంలో రెండు మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే కొండకు ఘాట్ రోడ్డు, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వినుకొండ పట్టణంలో శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నాడు టిడిపి హయాంలో నిధులు తెస్తే ఐదేళ్ల వైసిపి పాలనలో బొల్లా బ్రహ్మనాయుడు పూర్తి చేయకుండా పుర ప్రజలకు అన్యాయం చేశారన్నారు. నాడు తాము అనేక అభివృద్ధి పథకాలు, నిధులు తెస్తే వాటిని పూర్తి చేయలేని అసమర్ధుడు బ్రహ్మనాయుడు అని ఎద్దేవా చేశారు. వెల్లటూరులో ఆర్ అండ్ బి స్థలంలో అక్రమ నిర్మాణాలు ఆక్రమణలు తొలగించాలని హైకోర్టు ఉత్తర్వులు మేరకు అధికారులు చర్యలు తీసుకుంటే అధికార పార్టీ దౌర్జన్యం చేస్తుందని బొల్ల మాట్లాడడం అతని అవివేకానికి నిదర్శనం అన్నారు. నాడు వైసీపీ పాలనలో ఎన్ఎస్పి కాల్వ కట్టపై పరిటాల రవి, ఎన్టీఆర్ విగ్రహాలను కోర్టు ఉత్తర్వులు అంటూ తొలగించ లేదా అని ప్రశ్నించారు. బ్రహ్మనాయుడు కారుకు అడ్డం వస్తున్నాయని సురేష్ మహల్ రోడ్ లో నివసిస్తున్న పేదల షాపులను తొలగించారని, బాధితులు కోర్టు నుండి స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ బొల్లా దుర్జండంగా షాపులను కూల్చి వేయించారని అన్నారు. పదివేల టన్నుల కందులు ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేస్తే కంది రైతుకు అన్యాయం చేసిందని మాట్లాడటం సరికాదన్నారు. నాడు మిరప పంటకు తామర పురుగు ఆశించి రైతులు తీవ్రంగా నష్టపోతే తాము ఆదుకుంటామని బీరాలు పలికిన మీరు ఒక్క రైతు నైనా ఆదుకున్నారా అని ప్రశ్నించారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర అడిగిన రైతుపై చెప్పుతో దాడి చేయబోయి దుర్మార్గంగా హత్యాయత్నం కేసు బనాయించిన బ్రహ్మనాయుడు రైతుల సమస్యలపై మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. తన రాజకీయ స్వార్థం కోసం చేస్తున్న అసత్య ప్రచారాలు, డ్రామాలు, కపట నాటకాలను బ్రహ్మనాయుడు ఆపాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ నగర ప్రధానకార్యదర్శి బొడ్డపాటి వెంకట్ జన్మదినం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)**

ఒంగోలు టీడీపీ నగర ప్రధానకార్యదర్శి బొడ్డపాటి వెంకట్ జన్మదినం సందర్భంగా మండవ మురళీ కృష్ణ ఆఫీస్‌లో వెంకట్ చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు కమ్మ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, పారిశ్రామికవేత్త మండవమురళీ కృష్ణ, అలాగే పలువురు బొడ్డపాటి వెంకట్‌కి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆలా హనుమంతరావు, పాటిబండ్ల, వెంకటేశ్వర్లు, రావుల పద్మజ, వడ్డెంపూడి సుజాత, శ్రీరాములు, కొరపాటి కాశీరావు, ముండ్లురి స్వరూప్, గుంటూరి శ్రీహరి, మండవ సుబ్బారావు, బాపయ్య చౌదరి, అబ్బురి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# చేనేతను నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## రాష్ట్ర చేనేత జన సమాఖ్య - జాంధ్రపేటలో చేనేత కార్మికుల ర్యాలీ




**(షణ్ముఖ వెలుగు, చీరాల, జులై 31)**

జూలై 31 నీ చేనేత దినోత్సవంగా అధికారికంగా ప్రకటించాలని జాతీయ చేనేత నాయకులు డాక్టర్ మాచర్ల మోహన్ రావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం ఉదయం చీరాల మండలం జాంధ్రపేటలోని శ్రీ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణ మండపంపంలో రాష్ట్ర చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత వర్క్ షాప్ లో పాల్గొని ఆయన ప్రసంగించారు. 1921 లో చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉన్న సమయంలో ఈస్ట్ ఇండియా కంపెనీ వర్తక వ్యాపార కేంద్రమైన కలకత్తాలోని ఎలిఫెంట్ స్టోన్ బిల్డింగ్ వద్ద విదేశీ మాంచెస్టర్ వస్త్రాలను, స్వదేశీ పవర్ లూమ్ మిల్ వస్త్రాలను దహనం చేసి జాతీయ చేనేత ఉద్యమాన్ని ఉధృతం చేయాలని మహాత్మా గాంధీ పిలుపునిచ్చారని మాచర్ల మోహన్ రావు గుర్తు చేశారు.చేనేత పరిశ్రమకు గొడ్డలి పెట్టు లాంటి జి.ఎస్.టి వలన తీవ్ర మార్కెట్ సంక్షోభం ఎదుర్కొంటున్న చేనేత పరిశ్రమపై ప్రస్తుతం ఐదు శాతం గా ఉన్న జీఎస్టీ వచ్చే సెప్టెంబర్ నుండి 12 శాతం జీఎస్టీ పన్ను పెంచుతున్నట్టుగా జీఎస్టీ కౌన్సిల్ బహిరంగంగా ప్రకటించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమపై సవతి తల్లి ప్రేమను చూపడం లాంటిదని మోహన్ రావు పేర్కొన్నారు. రాష్ట్రం ప్రస్తుతం లో చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో కనీసం 1000 కోట్లు నిధులు కేటాయించి చేనేత కార్మికులకు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు ఆ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దేవన వీర నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వందలాది మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొంగ నిద్ర పోతున్నాయని, చట్టబద్ధంగా ఆత్మహత్యకు పాల్పడిన బాధిత చేనేత కుటుంబాలకు అందజేయవలసిన నష్టపరిహారం 5 లక్షల రూపాయలు తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చేనేత పరిశ్రమపై ఉన్న జీఎస్టీ రద్దు చేయకపోవడం వలన చేనేతకు మూలాధారమైన నూలు (కాటన్, సిల్క్, జరీ) ధరలు అసాధారణంగా పెరగటం వలన చేనేత ఉత్పత్తి మందగించి కార్మికులకు పని దినాలు తగ్గిపోవడంతో ఆత్మహత్యలు పెరుగుతున్నాయని మాజీ దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుడు గుత్తి సదాశివరావు మాట్లాడుతూ సాంప్రదాయ ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొంటున్న చేనేత కార్మికుల కుటుంబాలు చేనేత పరిశ్రమను సంక్షోభం నుంచి కాపాడుకోవడానికి జరుగుతున్న పోరాటాలలో భాగస్వాములు కావడం ద్వారానే పరిష్కారం లభిస్తుంది అన్నారు. ఈ సమావేశంలో చేనేత నాయకులు దామర్ల శ్రీకృష్ణ, సిపిఐ నాయకులు బత్తుల శామ్యూల్, ఫెడరేషన్ నాయకులు ఊటుకూరు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి చుండూరు వాసు, చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి నాయకులు శీలం రవికుమార్ తదితరులు ప్రసంగించారు.

**చేనేత పరిరక్షణ ర్యాలీ....**

దేశాయిపేట నుండి జాంధ్రపేట వరకు రాష్ట్ర చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో చేనేత పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. చీరాలలోచేనేత పార్క్ ఏర్పాటు చేయాలని, చేనేత వృత్తి భద్రత కల్పించాలని, చేనేత ఉత్పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, తక్షణమే చేనేత పై జీఎస్టీ ఎత్తివేయాలని, చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని చేనేత కార్మికులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవన హేమ సుందర రావు, గుంటూరు మల్లికార్జున్, సజ్జా శ్రీనివాసరావు, వావిలాల దాశరథి, మునగాల వెంకటేశ్వర్లు, ఓరుగంటి రెడ్డి రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మేడిపోయిన వెంకటరెడ్డి, తదితరులు ర్యాలీకి నాయకత్వం వహించారు.




# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 31)**

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని ఎంపీడీవో డాక్టర్ పి సుజాత అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం డిప్యూటీ ఎంపీడీవో కారం శెట్టి నాగేశ్వరరావు పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలువురు నాయకులు మాట్లాడుతూ నాగేశ్వరరావు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారని వారి సేవలు అభినందనీయమని కొనియాడారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు , కార్యాలయం సిబ్బంది, మండలంలో నాయకులు పూలమాలవేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, వైసిపి నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 2న అన్నదాత సుఖీభవ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 31)**

ఆగస్టు నెల రెండవ తారీఖున అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకములు రెండు కలిపి రైతుల ఖాతాలో 7000 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి డి విజయ్‌కుమార్ తెలిపారు. అందులో భాగంగా ఉలవపాడు మండలంకు సంబంధించి 5293 మంది రైతుల జాబితాను విడుదల చేయడం జరిగింది. అందులో 183 మందికి వారి బ్యాంక్ ఖాతాకు ఆధార్‌కు ఎన్‌పీసీఐ లింక్ కానందున అనర్హ జాబితాలోకి వెళ్లిపోయారు. రైతు సేవ కేంద్రంలో ఎన్‌పీసీఐ పెండింగ్ జాబితాను ప్రదర్శించి రైతులతో సంప్రదించిన పిమ్మట ఇప్పటికీ 53 మంది ఎన్‌పీసీఐ లింకు చేసుకున్నందువల్ల అర్హులుగా మారారు .ఇంకా 130 మంది సంబంధించి ఎన్‌పీసీఐ పెండింగ్ జాబితాను ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా ఉద్యాన సహాయకులు వద్ద ఉందన్నారు. కావున సదరు రైతులు తక్షణమే వారి బ్యాంక్ ఖాతాకు ఆధార్ కు ఎన్‌పీసీఐ లింకు గురించి బ్యాంకు వెళ్లి పూర్తి చేయించుకోవాలని లేదా పోస్టల్ అకౌంటు అయిన ఓపెన్ చేసి అర్హులుగా మారి అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ పథకమును అందుకోవాలని ఏఓ రైతులకు తెలియజేశారు.

# కొంపల్లి రాజేశ్వరి సేవలు అనిర్వచనీయం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)**

ఉపాధ్యాయురాలిగా, సామాజిక సేవకురాలిగా కొంపల్లి రాజేశ్వరి అందించిన సేవలు అనిర్వచనీయమని మహిళాభ్యుదయ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ళ అరుణ అన్నారు. హెచ్ఎం జూనియర్ కళాశాల విశ్రాంత ప్రధాన అధ్యాపకురాలు కొంపల్లి రాజేశ్వరి ప్రథమ వర్ధంతి గురువారం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని మహిళాభ్యుదయ సమితి కార్యాలయం శక్తిసదన్ లో జరిగింది. ఈ సందర్భంగా ముందుగా రాజేశ్వరి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తేళ్ళ అరుణ మాట్లాడుతూ విద్యారంగంలో అనేక దశాబ్దాలు ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతంగా తీర్చిదిద్దిన రాజేశ్వరి పదవి విరమణ తర్వాత శక్తిసదన్ లో సుమారు 10 సంవత్సరాలు సేవలు అందజేశారన్నారు. ప్రతి ఒక్కరితో ఎంతో అభిమానంగా ఉండే రాజేశ్వరి లేని లోటు మహిళాభ్యుదయ సమితి కి ఎవ్వరు తీర్చలేదని అరుణ పేర్కొన్నారు. కార్యక్రమంలో కొంపల్లి సికిందర్, నాళం నరసమ్మ, మారేపల్లి సూర్యకుమారి, బీరం అరుణ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలి

ట్రాఫిక్ డిఎస్పి పాండురంగారావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)

విద్యార్థినీ, విద్యార్థులు విద్యార్థి దశ నుండే పర్యావరణ పరిరక్షణ ,మొక్కలు నాటడం వలన కలిగే లాభాన్ని,కాలుష్య నివారణ చర్యలు గురించి ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పి పాండురంగారావు వివరించారు. శుక్రవారం ఒంగోలు మంగమూరు రోడ్డు శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు,ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శేషయ్య మాట్లాడుతూ మొక్కల పెంపకం పై అభిమానం కలిగి ఉండాలని కోరారు,పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే లాభాన్ని క్లుప్తంగా ఆయన విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. గ్రీన్ ఇండియా మిషన్ యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలిపారు. అంతకుముందు విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని డీఎస్పీ పాండురంగారావు జెండా ఊపి ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో ఆర్ఐ అనిల్, సమన్వయకర్త శ్రీనివాసరావు,వైస్ ప్రిన్సిపాల్ నాగమణి,సాయిరాం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## 19వ డివిజన్లో చెత్తను, డ్రైనేజీని తొలగించిన మున్సిపల్ సిబ్బంది





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)

భాగ్యనగర్ 4వ లైన్ 19వ డివిజన్ నందు బుధవారం మున్సిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు డివిజన్‌ను విజిట్ చేసారు. రోడ్లపై చెత్త,అలాగే కాలువలు తీయక పోవడం గమనించి, కమిషనర్ ఆదేశాల మేరకు డివిజన్లో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి మున్సిపల్ వర్కర్స్‌తో చెత్తను, డ్రైనేజీ, తీయించి రోడ్లను శుభ్రం చేయించారు. ఆమెతోపాటు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 31)

గిద్దలూరు పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న 45 మంది విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్స్‌ను కళాశాల ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మ దాతల ద్వారా సేకరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. గిద్దలూరు పట్టణానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సోసైటీ గౌరవాధ్యక్షులు,హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి.పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి 5 వేల రూపాయలు ఖర్చు చేసి 10 మంది విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్స్ ను కళాశాల ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మ చేతుల మీదుగా గురువారం నాడు పంపిణీ చేశారు. దాత పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, మెటీరియల్స్ ను సద్వినియోగపరచుకోవాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థి దశలో సామాజిక స్పృహ అలవర్చుకొని జీవితంలో తమకు చేతనైనంత సామాజిక సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సయ్యద్ రసూల్ ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, పీరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా ఎదిగిన వ్యాపార యజమానులు మార్గదర్శకులుగా రావాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 31)

పి4 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వాణిజ్య రంగంలో ఆర్థికంగా ఎదిగిన వ్యాపార సంస్థల యజమానులు మార్గదర్శకులుగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి దిశా నిర్దేశం చేశారు. గురువారం, స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్, గ్రానైట్ మైనింగ్, కటింగ్, పాలిషింగ్, చేపలు, రొయ్యల హేచరీలు, చేనేత, రిసార్ట్ యజమానులు, ఐ టి సి అధికారులతో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పి4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శకులు గా నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలన చేసి పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమాన్ని తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం తెలుగు సమాజానికి సంబంధించి ప్రపంచంలో ఎక్కడ ఉన్నా అత్యధిక ధనవంతులు 10 శాతం ఎవరైతే ఉంటారో వారు అట్టడుగున ఉన్న 20 శాతం నిరుపేదలను అట్టడుగు స్థాయి నుండి పైకి తీసుకురావలనే లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయం అందించే వారిని మార్గదర్శకులని, సహాయం పొందే వారిని బంగారు కుటుంబాలని పిలవబడుతుందని అన్నారు. బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ చేసి వారి ద్వారా మార్గ నిర్దేశం చేయడమైనదని అన్నారు. ఎవరైతే ఆర్థికంగా నలిగిపోతున్నారో వారి అందరిని పేదరికం నుండి బయట పడేయడానికి ప్రభుత్వం కల్పించిన మంచి అవకాశం అని ఆయన అన్నారు. దీనిలో అందరమూ భాగస్వాములై పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ ను నిర్మించాలని అన్నారు. బాపట్ల జిల్లా పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని ఆయన తెలిపారు. జిల్లాలో మధ్యతరగతి, పేదరికంలో ఉన్నవారు ఎక్కువగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్కడ బలవంతం లేదని, ఇలాగే చేయాలి అనే విధానం ఏమీ లేదని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బాపట్ల జిల్లాలో నియోజకవర్గానికి సుమారు 10 వేలు బంగారు కుటుంబాలు చొప్పున 6 నియోజకవర్గాలకు గాను 60 వేల బంగారు కుటుంబాల నమోదుకు లక్ష్యంగా ఇచ్చారని ఆయన తెలిపారు. సమాజంలో అట్టడుగు పేదరికంలో ఉన్న బంగారు కుటుంబాలను 5 ప్రతికూల అంశాలతో 5 అనుకూల అంశాలను ప్రాధాన్యత కింద, గ్రామ సభల ద్వారా బంగారు కుటుంబాలను నమోదు చేయడమైనదని ఆయన తెలిపారు. మార్గదర్శకులు, బంగారు కుటుంబాలకు ఎ విధంగా సహాయం చేయాలో వాటి గురించి ఆయన మార్గదర్శకులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో డబ్బు ఇవ్వడం ప్రదానం కాదని, బంగారు కుటుంబంలో చదువుకున్న వారు ఉంటే వారికి ఏ రంగంపై ఆసక్తి ఉంటే ఆ రంగంలో శిక్షణ ఇప్పించి వారికి జీవనోపాధి కల్పించే అవకాశం ఉందన్నారు. ఒక వ్యక్తి 10 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, ఒక సంస్థ అయితే మీకు దగ్గరలో ఏ గ్రామం ఉంటుందో, ఈ సంస్థ ఎ గ్రామం పై ఆధారపడి ఉంటుందో, ఆ సంస్థ వల్ల ఏ గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారో ఆ గ్రామమును దత్తత తీసుకోవాలని అన్నారు. మార్గదర్శకులు బంగారు కుటుంబానికి ఒకసారి సహాయం చేస్తా అనే విధంగా కాకుండా, ఆ కుటుంబం ఆర్థికంగా కొంత మెరుగుపడే వరకు ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శకులు ఆందోళనకు, అపోహకు గురికాకూడదని, వారికి స్వేచ్ఛ ఉంటుందని, వారు మధ్యలో మార్గదర్శకునిగా వైదొలగవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి విడత కింద 10 శాతం మంది బంగారు కుటుంబాలను మాత్రమే దత్తత కింద నమోదు చేయడమైనదని ఆయన తెలిపారు. జిల్లాలోని చెరుకుపల్లిలో యానాది కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఆ కుటుంబాలకు 65 వేల రూపాయలు సొంత డబ్బులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆ కుటుంబంలోని వారికి డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించడం జరిగిందని, వారి జీవనోపాధికి ప్రభుత్వం ద్వారా రుణాలు మంజూరు చేయడమైనదని ఆయన తెలిపారు.

ఈ రకంగా మార్గదర్శకులు వారి పరిధిలో చదువుకొని ఉన్న వ్యక్తులకు ప్రభుత్వం అందించే నైపుణ్యత అభివృద్ధి శాఖ ద్వారా శిక్షణా తరగతులు ఇప్పించడానికి దోహదపడి, వారికి జీవనోపాధి అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ సంస్థల యజమానులు వారు బంగారు కుటుంబాలకు ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తారో తెలుపవలసిందిగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి వారిని కోరారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు జిల్లాలో 130 రైస్ మిల్లులు ఉన్నాయని, ఆ రైస్ మిల్లులో సాంకేతిక పరికరాల నిర్వహణకు,అకౌంటెంట్లుగా సిబ్బంది అవసరం ఉన్నదని, రైస్ మిల్లులో ఉన్న ప్రాంతంలోని బంగారు కుటుంబాల వివరాలు తెలిపిన యెడల వారిలో చదువుకున్న వ్యక్తులకు శిక్షణా తరగతులు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ శిక్షణా కాలంలో వారికి, వారి కుటుంబాలకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. శిక్షణ అనంతరం వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అదేవిధంగా రిసార్ట్ యజమానులు, రిసార్ట్ పరిసర ప్రాంతాలలోని వారికి రిసార్ట్లో క్లీనింగ్, నిర్వహణ మొదలగు వాటిపై శిక్షణా తరగతులు ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని వారు తెలిపారు. ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్ ఛాయిస్ కంపెనీ వారు వారి కంపెనీలో 1500 మంది మహిళలకు జీవనోపాధి కల్పించామని వారు కలెక్టర్ కు వివరించారు. ఐటీసీ సంస్థ జిల్లాలో అతి పెద్ద వ్యాపార రంగంగా ఎదిగిందని, వారు ఒకటి లేక రెండు గ్రామాలను దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందుకు ఐటీసీ అధికారులు వారి సంస్థ యాజమాన్యంతో చర్చించి బంగారు కుటుంబాల దత్తతకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నుండి అన్ని పథకాలను బంగారు కుటుంబాలకు అందజేయుటకు అధికారులు నిరంతరము కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శకులు ఆ కుటుంబాలకు ప్రభుత్వ పథకాల అందుతున్నాయో లేదో తెలుసుకొని వారికి ప్రభుత్వ పథకాలు పొందే విధంగా చొరవ చూపాలని ఆయన తెలిపారు. సూర్యలంక రోడ్ లోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్ అధికారులతో సంప్రదించి బాపట్ల పరిసర ప్రాంతాల్లోని యువతకు శిక్షణ ఇచ్చి వైమానిక, నేవీ, మిలిటరీ, పోలీస్ శాఖలో ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా సహకరించాలని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్య ప్రణాళిక అధికారికి జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. మార్గదర్శకుల వివరాలను రూరల్‌లో ఎంపీడీవోలకు, అర్బన్ లో మున్సిపల్ కమిషనర్లకు ట్యాగ్ చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సిపిఓ మరియు పిడి డిఆర్డిఏ లకు సూచనలు జారీ చేశారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రజా ప్రతినిధులను కలిసి ఈ కార్యక్రమంలో వారు మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, ఈ విషయమే ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి మనిషికి వ్యక్తిగత తృప్తి అనేది ఒకటి ఉంటుందని, పేదలకు సహాయ పడినప్పుడు ఆ తృప్తికి సార్థకత ఉంటుందని ఆయన అన్నారు.

మార్గదర్శకులకు ప్రభుత్వం నుండి తగిన గుర్తింపు ఉంటుందని, వారికి జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని, అదేవిధంగా వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, సిపిఓ షాలేం రాజు, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, మత్స్య శాఖ డిడి గాలి దేవుడు, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, డీఎస్ఓ అమిర్ బాషా, డిప్యూటీ కలెక్టర్ లవన్న, జిఎండిఐసి రామకృష్ణ, ఎడి మైన్స్ రామచంద్ర, వాణిజ్య రంగంలో ఆర్థికంగా ఎదిగిన వ్యాపార సంస్థ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# లో గ్రేడ్ పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

## రూ.1000 కోట్లు కేటాయించి రైతులను ఆదుకోవాలి

## పొగాకు ఆర్ఎం కార్యాలయం వద్ద రైతుల ధర్నా




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)

లో గ్రేడ్ పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రభుత్వ రంగ సంస్థలచే కొనుగోలు చేసేందుకు చొరవ చూపాలని పలువురు డిమాండ్ చేశారు.గురువారం నాడు పొగాకు బోర్డ్ ఆర్ ఎం కార్యాలయం వద్ద లో గ్రేడ్ పొగాకు కొనుగోలుకు రూ.1000కోట్లు కేటాయించాలని, క్వింటా రూ 20వేలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు జూజ్జూరు జయంతి బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ ఈ ఏడాది వాతావరణం లో చోటుచేసుకున్న మార్పులు కారణంగా వర్జినియా పొగాకు రైతులు పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు.కంపెనీలు,బోర్డు సూచనలకనుగుణంగా సాగు చేసిన రైతుకు సరైన దిగుబడులు రాక, గిట్టుబాటు ధర లభించక, వేలం కేంద్రాల్లో కొనుగోళ్లు జరక్క తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరు వల్ల బేరన్ కు 5నుంచి, రూ 6 లక్షలు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రైతాంగం ఆత్మ హత్యలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు.జిల్లా లో ఈ పాటికే మిర్చి, నల్ల బర్లీ పొగాకు రైతులు 12 మంది వరకు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. భరోసా కల్పించాల్సిన బోర్డు, ప్రభుత్వం నెలన్నర గా ఆందోళన చేపట్టినా స్పందించలేదన్నారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో 45% బేళ్లు తిప్పి పంపడం వల్ల కొంటారో, కొనరోనని రైతులు ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది మంత్రులు, బోర్డు చైర్మన్, ఇడి అనేక సార్లు పర్యటించడం వల్ల రైతులు ఆశగా ఎదురు చూసారన్నారు. ఇకనైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని లో గ్రేడ్ కొనుగోలు కు రూ 1000కోట్లు కేటాయించాలని, పెనాల్టీ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జయంతి బాబు మాట్లాడుతూ గత సంవత్సరం 140 మిలియన్ కిలోలు కొనుగోలు చేసిన యంత్రాంగం ఈ ఏడాది మరో 40 మిలియన్ కిలోలకు అనుమతి ఇచ్చినందునే సాగు చేసారని,బోర్డు చైర్మన్ 240 మిలియన్ కిలోలుగా వక్రీకరించి నట్లు ఆరోపించారు కేవలం సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. బోర్డుచైర్మన్ ఇడి కంపెనీలకు వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపించారు. ధరలను దిగజార్చి కంపెనీలకు మేలు చేసే విధంగా బోర్డు యంత్రాంగం కుట్ర పన్నుతుందని దుయ్యబట్టారు. ప్రభుత్వం లో గ్రేడ్ పొగాకు రూ 20 వేలకు తగ్గకుండా కొనుగోలు చేయించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఎస్ టిసి తో పాటు పొగాకు ఉత్పత్తిదారుల సమాఖ్యను రంగంలో కి దించాలన్నారు. గతం లో కొనుగోలు చేసిన ప్రభుత్వ సంస్థలకేమి నష్టం వాటిల్లలేదని, లాభ పడ్డట్టు గుర్తు చేశారు. అనంతరం రీజనల్ మేనేజర్ శీలం రామారావు కు వినతిపత్రం అందజేశారు. ఆగస్టు మొదటి వారం లో బోర్డు ఉన్నతాధికారుల సమావేశం జరగనుందని ఆ సమావేశంలో పొగాకు సమస్య ను చర్చించనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. తూబాటి శ్రీకాంత్ ధర్నా ను ప్రారంభించిన సమావేశంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు పెంట్యాల హనుమంతరావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బెజవాడ శ్రీనివాసరావు, నాయకులు కిలారి పెద్దబ్బాయి,కరిచేటి హనుమంతరావు, కొల్లూరు వెంకటేశ్వర్లు,చిలుకూరి వెంకట్రావు, పోలవరపు జనార్దన్ రావు, దాసరి ఆంజనేయులు,నార్నేచెంచయ్య,మొలకలపల్లి కోటేశ్వరరావు, చెరుకూరి వాసు,తోకల శేషారావు,గాదె నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## వెలుగురి శ్రీనివాసులు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కందుల





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 31)

పొదిలి 3వ వార్డుకు చెందిన టీడీపీ క్రియాశీలక సభ్యులు, మాజీ బాలకృష్ణ ఫాన్స్ అధ్యక్షులు వెలుగురి శ్రీనివాసులు కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె గలరు. విషయం తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గురువారం సాయంత్రం వారి నివాసానికి వెళ్లి శ్రీనివాసులు భార్య, కుమార్తెను పరామర్శించి ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ తరపు నుంచి రావాల్సిన భీమా నగదు రూ.5 లక్షలు వచ్చే విధంగా కృషి చేస్తానని చెప్పారు. అదే విధంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక నేతల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అమ్మాయి చదువుతున్న కాలేజీ యాజమాన్యంతో మాట్లాడి ఫీజు రాయితీ కల్పించడమా లేక తన సొంత ఖర్చులతో విద్యార్థిని చదువుకు సహకరిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, పట్టణ టిడిపి అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, యాసీన్, తానికొండ వెంకట్రావు, పెరుమాళ్ళ చెంచు నారాయణ, బూత్ కన్వీనర్ అంకిత మోహన్‌రావు, శనగపల్లి నాగేశ్వరరావు, డాక్టర్ నారాయణ, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమకారులపై నిర్బంధం ప్రయోగించినా కేసులు పెట్టినా ఉద్యమం ముందుకే

## జెఏసి నాయకుల ఉద్ఘాటన





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 31)

కరేడులో భూ సేకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భాగస్వాములైన రామకృష్ణాపురానికి చెందిన ముగ్గురు గిరిజన మహిళలపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి, ఈనెల 26న రిమాండ్ కు పంపించినది. ఆ మహిళలు ఈరోజు బెయిల్ పై విడుదలై కరేడు రామకృష్ణ పురంనకు వస్తున్న సందర్భంగా ఉద్యమకారులకు రామకృష్ణాపురం బ్రిడ్జి వద్ద కరేడు గ్రామస్తులు, జేఏసీ, వామపక్ష పార్టీల నేతలు వందలాది మందితో ఎదురేగి స్వాగతం పలికి పూల మాలలు వేసి, పూలు చల్లుతూ, బాణాసంచా పేల్చారు. కరేడులో ఉద్యమకారులపై ప్రభుత్వ నిర్బంధ కాండను ఆపాలని, బలవంతపు సేకరణ ఆపాలని, గో బ్యాక్ ఇండో సోల్, సేవ్ కరేడు అంటూ పెద్ద ఎత్తున నినదించారు. రామాలయంలో పూజలు నిర్వహించారు, అనంతరం రామకృష్ణాపురంలో ఉద్యమకారుల తో అభినందన సభ జరిగింది. ఈ సభకు సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సభలో కరేడు భూ సేకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు బత్తుల వెంకట రమణారెడ్డి, మిరియం శ్రీనువాసులు, వామపక్ష పార్టీల నేతలు కే నాంచార్లు, బూసి సురేష్ బాబు పాల్గొని మాట్లాడారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ కరేడులో ప్రభుత్వ చేస్తున్న భూ సేకరణ చాలా అన్యాయమైనది అన్నారు. ప్రజలందరూ సెంటు భూమి, ఉన్న ఇల్లు ఇచ్చేది లేదని ముక్తకంఠతో చెప్తున్నా, ఇది పట్టనట్లు ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యమంపై అసత్య ప్రచారం చేసినా, ప్రజా ప్రతినిధులు కొంతమందిని ప్రలోభ పెట్టి భూములు ఇస్తామని చెప్తున్నా, ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టినా, ప్రభుత్వం 30 యాక్ట్ పెట్టి నిర్బంధం ప్రయోగించినా ఉద్యమాన్ని ఆపలేరని, ఇంకా ముందుకే పోతుందని హితవు పలికారు. ప్రభుత్వం దుందుడుకు చర్యలు మానుకోవాలని కోరారు. జైలుకెళ్లిన ముగ్గురు వీరవనితులని పేర్కొన్నారు. ఉద్యమానికి వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు, కుల సంఘాలు, బీసీవైఎం పార్టీ అండగా ఉన్నారని, ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారానికి, ఏ మాత్రం వెనక తగ్గమని, ఎన్ని కేసులు పెట్టినా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని, ఇది ఉద్యమం ఆరంభం మాత్రమేనని, ఇది రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మారకముందే ప్రభుత్వం బలవంతపు భూసేకరణ నుండి వెనక్కి పోవాలని కోరారు. జైలు నుంచి విడుదలైన మాణికల శిరీష, కత్తి లలితమ్మ, మాణికల సుజాత మాట్లాడారు. మేము అరెస్ట్ అయిన దగ్గర నుండి మాకు అండగా ఉండి బెయిల్ తీసుకొచ్చి మా విడుదలకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. బీసీవైఎం అధినేత రామచంద్ర యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాపై ఎన్ని కేసులు పట్టినా ఉద్యమం నుండి వెనక్కి తగ్గమని తెలిపారు. మా తాతలు తండ్రుల నుండి మాది పోరాట వారసత్వం అని, సిపిఎం, వామ పక్షాలు అండతో రామకృష్ణాపురంలో ఎన్నో విజయాలు సాధించుకున్నామని అన్నారు. ఈ కేసులో పోలీసులను అర్ధరాత్రి సిపిఎం వాళ్లే ప్రశ్నించారని తెలిపారు. మా పొలాలను, ఇండ్లను ఇండో సోల్ కి ఇచ్చేది లేదని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు అండతో మేము పోరాటంలోఎంత దూరమైనా వెళ్తామని ప్రకటించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అజిత్ రెడ్డి, మాలకొండా రెడ్డి, జయరామి రెడ్డి, వెంకారెడ్డి, నక్కా రమేష్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆర్ మోహన్, కరేడు రామకృష్ణాపురం సిపిఎం నాయకులు వీసం విజయ్, కత్తి సుజాత, మల్లవరపు అంకమ్మరావు, గ్రామ గిరిజన సంఘం నాయకులు చేవూరి రాంబాబు, దుర్గాప్రసాద్, సుభాషిని, సిఐటియు నాయకురాలు కత్తి శారద తదితరులు పాల్గొన్నారు.

# మనం చేసిన సేవలే మనకు గుర్తింపు

## ఎన్ఎంయు రాష్ట్ర అధ్యక్షుడు పి వి రమణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)

మనం చేసిన సేవలే మనకు గుర్తింపు తీసుకువస్తాయని ఎన్.ఎం.యు రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.రమణారెడ్డి అన్నారు. ఒంగోలు ఆర్టీసీ లో 40 సంవత్సరాలు పనిచేసి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్‌గా గురువారం పదవీ విరమణ చేసిన శింగరాజు ప్రసాదరావు పదవీ విరమణ సభను ఒంగోలులోని కాపు కళ్యాణ మండపంలో నిర్వహించారు. ప్రసాదరావు పదవీ విరమణ సభకు ప్రకాశం జిల్లాలోని 8 డిపోల నుంచి అధ్యక్ష,కార్యదర్శులు, గ్యారేజీ అధ్యక్ష,కార్యదర్శులతో పాటు రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.రమణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసరాజు, రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ వై.ఎస్.ప్రసాద్, జోనల్ కార్యదర్శి తులసి శ్రీనివాసరావు, రీజనల్ అధ్యక్షుడు ఆర్.అంజయ్య, సీసీఎస్ సభ్యుడు కె.శివశంకరరావు, ఎన్ఎంయు గౌరవ అధ్యక్షుడు బచ్చల శివప్రసాద్,ఒంగోలు డిపో అధ్యక్షుడు సీహెచ్ కృష్ణారెడ్డి, సెక్రటరీ ఎన్.వి.శివ కుమార్, జోనల్ కమిటీ సభ్యులు, రీజనల్ కమిటీ సభ్యులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మొత్తం 600 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న ఎన్.ఎం.యు నేతలు యూనియన్ కు ప్రసాదరావు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. రాష్ట్రస్థాయిలో ఎన్నో పదవులు ఇస్తామన్నా జిల్లాలో యూనియన్ పటిష్టత కోసం పనిచేసిన ప్రసాదరావు సేవలు చిరస్మరణీయమన్నారు. 1986 కండక్టర్ గా ఉద్యోగ జీవితం ప్రారంభించిన ప్రసాదరావు ఏడీసీ, కంట్రోలర్, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ గా తన ఉద్యోగ విధులను ఎంతో అంకితభావంతో సమర్ధంగా నిర్వర్తించారన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి ప్రసాదరావు అన్నారు. ప్రసాదరావు,శ్రీదేవి దంపతుల శేష జీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు, మిత్రులు ప్రసాదరావు దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ, పదవీ విరమణ సభకు వచ్చిన యూనియన్ నేతలకు, కార్మికులకు, బంధుమిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. తన సుధీర్ఘ ఉద్యోగ జీవితంలో తనకు సహకారం అందించిన అధికారులకు, యూనియన్ నేతలకు, కార్మిక సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 31)

రైతులకు లాభసాటి వ్యవసాయం, వారి జీవన ప్రమాణాలు పెరిగేలా గిట్టుబాటు ధరలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు నగదు పంపిణీ చేయనున్న కార్యక్రమాన్ని వేడుకగా జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. ప్రజల విశ్వాసానికి తగినట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సుపరిపాలన అందించడమే లక్ష్యమన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు కలిగే ప్రయోజనంపై గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. ఆగస్టు రెండో తేదీన అన్నదాత సుఖీభవ కింద రైతులకు నగదు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రైతులను చైతన్య పరచడం ద్వారానే రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్నింటిలోకి తెస్తున్నామన్నారు. భవిష్యత్తులో ప్రజలకు బాధ్యతగా సేవలందించేలా వాట్సాప్ గవర్నెన్స్ వస్తుందన్నారు. అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. లోపాలు సవరించడానికే ఆర్ టి జి ఎస్ ,(రియల్ టైం గవర్నెన్స్ సిస్టం)ను ప్రవేశపెట్టామని, పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగు, సాగునీటి చెరువులన్నింటిని సమృద్ధిగా జలాలతో నింపాలన్నారు. వాటిపై నిర్వహణ, పర్యవేక్షణ ఉంటే సుస్థిర వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, సంక్షేమ కార్యక్రమాలతో వ్యవసాయ రంగంలో జిడిపి పెరుగుతుందని, ఈ విషయాలపై రైతులకు మరింతగా అవగాహన కల్పించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల జాబితా ఆర్ ఎస్ కె లు, సచివాలయాల వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల సందేహాలన్ని నివృత్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియ, సిపిఓ షాలెంరాజు, వ్యవసాయ, ఉద్యాన వనశాఖ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# క్వాంటం రిసెర్చ్ పై క్విస్, క్యూరేస్ మధ్య ఒప్పందం

## పరిశోధన, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లే యత్నం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)

సరికొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడం, కొత్త ఆవిష్కరణలు చేసి, దాని తాలుకూ రిసెర్చ్ సెంటర్లను నెలకొల్పడంలో ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎప్పుడూ ముందు ఉంటుంది. దీనిలో భాగంగా ప్రస్తుతం ఎమర్జింగ్ టెక్నాలజీ అయిన క్వాంటం టెక్నాలజీలో పరిశోధనలు, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లే విధంగా న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ క్వాంటం రిసెర్చ్ సెంటర్ "క్వాంటం రీసెర్చ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్‌తో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఒప్పందం కుదుర్చుకుంది. క్వాంటం కంప్యూటింగ్, పోస్ట్ క్వాంటం క్రిప్టోగ్రఫీ, క్వాంటం సెన్సింగ్, క్వాంటం కమ్యూనికేషన్, ఏఐ ఇంటిగ్రేషన్ తదితర అంశాల్లో సంయుక్తంగా పరిశోధన చేసేందుకు రెండు సంస్థలు మధ్య ఎంవోయూ జరిగినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి తెలియజేశారు. ఆరోగ్య సంరక్షణ, రవాణా, రక్షణ, సైబర్ భద్రత తదితర రంగాలు ఎదుర్కొంటున్న సవాళ్లను ఈ క్వాంటం పరిశోధనల ద్వారా పరిష్కరాలు తీసుకురావచ్చు. ఈ ఒప్పందం ద్వారా క్వాంటం టెక్నాలజీలో పరిశోధనలు వేగవంతం కావడం, క్వాంటమ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ నెలకొల్పడం లాంటివి సాధ్యం అవుతాయని. అంతేకాకుండా అధునాతన క్వాంటం పరికరాల తయారీ, విద్యార్థులకు క్వాంటమ్ టెక్నాలజీలో ఇంటర్న్ షిప్ లు, పీహెచ్ డీ స్కాలర్ల పరిశోధనకు మార్గం సులభం కానుంది. క్యూరేస్‌తో ఒప్పందం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. అధునాతన టెక్నాలజీ, పరిశోధన అంశంలో క్విస్ నిబద్ధతతో ఉంటుందని, ఈ ఒప్పందం దాన్ని నిరూపిస్తుందని అన్నారు. ఈ సెంటర్ అందుబాటులో ఉండటం వల్ల విద్యార్థులు కొత్త టెక్నాలజీలో నిష్ణాతులై క్వాంటం సైంటిస్టులుగా ఎదుగుతారని అన్నారు. ఈ నూతన టెక్నాలజీ ఆవిష్కరణలో క్విస్ కళాశాలను ముందు ఉండేలా సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఎంవోయూ చేసుకోవడంపై విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి ఆనందం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒప్పందం కాదని, సరికొత్త ఆవిష్కరణలు, టెక్నాలజీని పెంపొందించాలనే ఉద్దేశం, విజన్ అని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆమె అభినందించారు. విద్యార్థులకు నూతన టెక్నాలజీని అందించడంలో క్విస్ ఎప్పుడూ ముందే ఉంటుందని, ఈ ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందని క్విస్ ఇంజీనిరంగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అన్నారు. ఈ ఎంవోయూ కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ ప్రొఫెసర్ జాఫర్ పాల్గొన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోకరమైన ఎంవోయూ అది అని ఆయన అభిప్రాయపడ్డారు.

# శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్లో స్టూడెంట్స్ కౌన్సిల్ ఎలక్షన్










(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 31)

మండల కేంద్రమైన ఉలవపాడు శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ నందు గురువారం స్టూడెంట్స్ కౌన్సిల్ ఎలక్షన్ కోసం జరిగిన ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సాధించి పాఠశాల ప్రజా నాయకులుగా (ఎస్.పి.ఎల్,ఏ.ఎస్.పి. ఎల్) ఎన్నికైన మా విద్యార్థులు ఎస్ అమర్నాథ్ (9), ఎం వి హర్షిని (9), కె.వినీల, డి.దత్త పవన్‌లను శ్రీ సాయి ఒలంపియాడ్ పాఠశాల ప్రిన్సిపల్ ఎల్ మౌనిక బ్యాడ్జిలతో సత్కరించి అధికారాలను అప్పగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మౌనిక మాట్లాడుతూ ఒక విద్యార్థి నాయకునిగా రూపుదిద్దుకునేది మొదటిగా పాఠశాలలోనే ఇప్పటి గొప్ప నాయకులందరూ ఒకప్పటి విద్యార్థులే ఈ స్టూడెంట్ అండ్ కౌన్సిల్ ఎలక్షన్ ద్వారా విద్యార్థులు ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలి, సమర్థుడైన నాయకుడ్ని ఎలా ఎన్నుకోవాలి, దేశ రాష్ట్ర ఎన్నికల పద్ధతి నియమావళిలను నేర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వీర రామాపురం గ్రామంలో పిచ్చి కుక్క స్వైరవిహారం

## భయాందోళనలో గ్రామ ప్రజలు





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 31)

మండల పరిధిలోని వీరరామాపురం గ్రామంలో పిచ్చి కుక్క స్వైరవిహారం చేసింది.వీర రామాపురం గ్రామంలోని ఆలా శివ నాగరాజును గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద పిచ్చి కుక్క కరిచింది.అతనితోపాటు ఉన్న గ్రామం లోనీ గోన ఇస్మాయిల్ ఆ కుక్కను రాయితో కొట్టి తరిమి ఆలా శివ నాగరాజుకు ప్రథమ చికిత్స చేశారు.ఆ చోటును శుభ్ర పరిచి వైద్యం చేశాడు. ఆలా శివ నాగరాజును ఇంటికి తీసుకొని వెళ్లి అతనికి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఇంటికి వెళ్ళాడు.ఇంటికి వచ్చిన తర్వాత తన దొడ్డిలో కూరగాయలు కోయుటకు వెళ్లగా ఆ సమయంలో అక్కడకు వచ్చిన పిచ్చి కుక్క అతనిపై ఆకస్మికంగా దాడి చేసింది.కంటిపైన ముఖం పైన అరచేతి నీ కరిచింది. చిటికెన వేలిని తినేసింది.గోన ఇస్మాయిల్ ను 108 లో తరలించి కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఉన్నారు. గ్రామంలో కుక్కలు ఎక్కువగా ఉన్నాయని గొర్రెలపై దాడి చేసి చంపుతున్నాయని గొర్రెల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిచ్చి కుక్క గ్రామంలోని కుక్కలను కూడా కరిచింది.ఆ కుక్కలకు కూడా పిచ్చి పట్టే పరిస్థితి ఉందని అధికారులు ఆ కుక్కలను పట్టే వారికి చెప్పి గ్రామంలో జీవాలను ప్రజలను వాటి నుంచి రక్షించాలని జనం కోరుకుంటున్నారు. ఈ విషయాన్ని వీర రామాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శికి సర్పంచ్ కి తెలుపగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పదవి విరమణ వేడుకల్లో పాల్గొన్న మద్దిశెట్టి భారతి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 31)

కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సతీమణి ప్రధానోపాధ్యాయురాలు మహబూబ్ ముంతాజ్ పదవి విరమణ వేడుకల్లో కనిగిరి వైయస్సార్ సిపిమహిళా నాయకురాలు, హ్యూమన్ రైట్స్ ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దిశెట్టి భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ గఫార్ దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి శేష జీవితం సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## భవ్య శ్రీ ఐస్ క్రీమ్ వరల్డ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి







**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 31)**

కందుకూరు పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ దేవుడు అరుగుల వద్ద ఐస్ క్రీమ్ పార్లర్ నిర్వాహకులు కుంకు బాబు ఆహ్వానం మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన భవ్య శ్రీ ఐస్ క్రీమ్ పార్లర్‌ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన ఐస్ క్రీమ్ ను అందించి తద్వారా వ్యాపారం దినది నాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి ఐస్ క్రీమ్ షాపు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, చిలకపాటి మధు, తల్లపనేని రవీంద్ర, చదలవాడ కొండయ్య ఆర్యవైశ్య నాయకులు పబ్బిశెట్టి వరదరాజ, చక్కా వెంకట కేశవరావు,కొత్తూరి సుధాకర్, కోట కిషోర్ బాబు, కంకణాల వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, సీఎం శ్రీను, పబ్బిశెట్టి పవన్ కుమార్, గుర్రం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆకు వరకూ కొనుగోలు చేస్తాం

### బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోళ్లపై అధికారులను ఆరా తీసిన కలెక్టర్ జె వెంకట మురళి





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్‌రిపోర్టర్, బాపట్ల, జులై 31)**

జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోళ్లపై అధికారులతో కలెక్టర్ జె.వెంకట మురళీ మంగళవారం ఆరా తీశారు. మార్క్‌ఫెడ్‌తో పాటు ప్రైవేట్ కంపెనీలు కొనుగోలు చేస్తున్న పొగాకు రకాలపై కలెక్టర్ రేట్ ప్రాంగణంలో పొగాకు రకాలను పరిశీలించారు. రైతుల నుంచి మార్క్‌ఫెడ్ నాణ్యమైన పొగాకును కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లాలో రూ.40 కోట్ల విలువైన బ్లాక్ బర్లీ కొనుగోళ్లు జరిగినట్లు కలెక్టర్ వెల్లడించారు. తొలి దశలో 14,800 టన్నుల కొనుగోలు లక్ష్యంగా ఉండగా, ఇప్పటికే 5,000 టన్నుల కొనుగోలు పూర్తయిందన్నారు. చిన్న, సన్నకారు రైతులు సుమారు 3వేల మంది తమ పొగాకును విక్రయించారని తెలిపారు. త్వరలో వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని హామీ ఇచ్చారు.రైతులు ఎటువంటి అపోహలకు గురికావద్దని సూచించిన కలెక్టర్, రైతులు పండించిన చివరి ఆకు వరకూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. త్వరలో వెల్లంపల్లి, పొదిలి కొనుగోలు కేంద్రాల్లో కూడా బ్లాక్ బర్లీ కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయని చెప్పారు. ప్రస్తుతం రోజుకు సగటున 600 టన్నుల పొగాకు కొనుగోళ్లు జరుగుతున్నట్లు తెలిపారు.

# బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలి

## కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె విజయానంద్






**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 31)**

బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె విజయానంద్ కలెక్టర్‌ల వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పేర్కొన్నారు.గురువారం సాయంకాలం చీఫ్ సెక్రటరీ కె విజయానంద్ విజయవాడ నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్,సానుకూల ప్రజా దృక్పథం, నీటిపారుదల సమస్యల పై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కలెక్టర్ కార్యాలయం నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్న క్యాంటీన్లో, భోజనం యొక్క నాణ్యత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రేపల్లె,అద్దంకి,చీరాల మున్సిపల్ కమీషనర్లతో సమన్వయం చేసుకొని అన్న క్యాంటీన్ల నిర్వహణను, ప్రజా స్పందనను మెరుగుపరచాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్ కు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. జిల్లాలోని నీటిపారుల శాఖకు సంబంధించి 18 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, 22 పంచాయతీరాజ్ కు సంబంధించి ట్యాంకులు, బాపట్ల అర్బన్ లో ఒక సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, 131 త్రాగునీటి ట్యాంకులు ఉన్నాయని వాటి మరమ్మత్తులు, పునరుద్ధరణకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ నీటిపారుదల శాఖ అధికారులకు సూచనలు చేశారు. ట్యాంకులన్నింటిని ఎప్పటికప్పుడు నీటితో నింపి ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, సిపిఓ షోరూం రాజు, డి ఆర్ డి పి డి శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఎస్సీ మురళీకృష్ణ,బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎకరాకు 20 లక్షలు.... ఇంటికో ఉద్యోగం

### కరేడు రైతుల కోసం మెరుగైన ప్యాకేజీ

### అభివృద్ధిని ఆహ్వానిద్దామని పిలుపునిచ్చిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 31)**



కందుకూరు నియోజకవర్గంలో కొత్త పరిశ్రమల రాకతో అభివృద్ధి వేగం పుంజుకోబోతుందని, ప్రజలందరికీ మేలు చేసే అలాంటి అభివృద్ధిని అందరూ స్వాగతించాలి తప్ప అడ్డుపడవద్దని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కరేడు రైతులకు చిన్న ఇబ్బంది కూడా జరగకుండా చూసుకుంటానని స్పష్టం చేశారు. కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటు అయితే 20 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి అని చెప్పారు. కంపెనీ కోసం మొదట్లో 8500 ఎకరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించినా, రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని కేవలం 4800 ఎకరాలు మాత్రమే తీసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించారని చెప్పారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ విలువపై ఎకరాకు రెండున్నర రెట్లు మాత్రమే అంటే ఎకరాకు 12.5 లక్షలు వాస్తవంగా లభిస్తుందని చెప్పారు. అయితే కరేడు రైతులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో నష్ట పరిహారం 20 లక్షలకు పెంచినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అందుకు ఇండోసోల్ కంపెనీ కూడా ఒప్పుకుందని, నష్టపరిహారం పెంచడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, తమ భూములు ఇచ్చేందుకు ఒప్పుకుంటున్నారని అన్నారు. భూమి ఇచ్చిన ప్రతి రైతు ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేలా కలెక్టర్ అంగీకరించారని తెలిపారు. రాబోయే రోజుల్లో కరేడు ప్రాంతంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయని అన్నారు. సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమం కోసం ప్రజల మధ్యకు వెళ్ళినప్పుడు వారి మొహాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం తల్లికి వందనం పథకాన్ని అమలు చేయగా, ఆ డబ్బులు అందుకున్న తల్లులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఆగస్టు 2వ తేదీన దర్శిలో పర్యటించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అన్నదాత సుఖీభవ నిధులు కూడా విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. గత ఐదేళ్లలో విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడ్డ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నెల్లూరు ఎందుకు వచ్చారు ప్రజలకు సమాధానం చెప్పాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మైనింగ్ పేరుతో కోట్లు కొల్లగొట్టిన కాకాని గోవర్ధన్ రెడ్డి, మహిళలపై నోరు పారేసుకున్న ప్రసన్న కుమార్ రెడ్డి లాంటి వ్యక్తులను పరామర్శించి, సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో తెలియడం లేదన్నారు. పరామర్శల పేరుతో వైసిపి గ్యాంగ్ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తోందని, అధికారుల పట్ల అవమానకరంగా వ్యవహరిస్తున్నారని, ఇలాంటి సంఘటనలు మరోసారి జరక్కుండా ముఖ్యమంత్రి గట్టి చర్యలు తీసుకోవాలని నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. గడచిన ఏడాది కాలంలో కందుకూరు నియోజవర్గానికి అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు విడుదలయ్యాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు తెలిపారు. సుమారు 410 మందికి మూడున్నర కోట్ల రూపాయల చెక్కులు అందించామని, వారంతా చంద్రబాబునాయుడు గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 31)**

కందుకూరు పట్టణం లోని వెంకటాద్రిపాలెం గ్రామంలో చిడిపోతు మల్లికార్జున, అరుణ కుమారుడు నవీన్, స్వాతి వివాహం సందర్భంగా బుధవారం రాత్రి పెండ్లి కుమారుడు ఇంటి వద్ద జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఘట్టమనేని సుబ్బారావు, మల్లికార్జున, ఇతర నాయకులు పాల్గొన్నారు.





# శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో గడపాలి

### ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐని సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)**

సుదీర్ఘకాలంగా జిల్లా పోలీసు శాఖలో అంచెలు అంచెలుగా వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ, ప్రస్తుతం దర్శి డీఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఎస్‌కే మహబూబ్ బాషా ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, జ్ఞాపికలను బహుకరిస్తూ ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎస్ఐ ఎస్‌కే మహబూబ్ బాషా సుదీర్ఘంగా 41 సంవత్సరాలపాటు పోలీసు శాఖలో విధులు నిర్వహించినట్టు తెలిపారు. సర్వీసు సమయంలో అనేక ఒడిదుడుకులు, అటు ఉద్యోగ బాధ్యతలు, ఇటు కుటుంబ బాధ్యతలు సమానంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. రిటైర్మెంట్ ప్రయోజనాలు సకాలంలో అందేలా అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామని, వచ్చిన డబ్బులను జాగ్రత్తగా, సరైన ప్రణాళికతో వినియోగించుకోవాలని సూచించారు. అలాగే, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చని, పోలీసు శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామి రెడ్డి, ఎఆర్ఎస్సై తిరుపతి స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com